# వెల ఎంత?

మురారి సుబ్బారావు



ఒక ముసిలాయన, ఒక అమ్మాయి మొదటి సారిగా హైదరాబాదు వెళ్ళారు. ముసిలాయన ఆ అమ్మాయి తండ్రి చిదంబరం గారు. అమ్మాయి సుగుణ. చిదంబరంగారి స్నేహితుడు జగన్నాథం హైదరాబాదులో స్థిర పడ్డాడు. 'ఇక్కడ చాలా మంది పెళ్ళి కొడుకు లున్నారని, అమ్మాయి సుగుణకు చూసుకో వచ్చనీ కనక అమ్మాయిని వెంటబెట్టుకుని హైదరాబాద్‌కి రమ్మని జగన్నాథం గారు చిదంబరానికి ఉత్తరాలు రాశారు. పెళ్ళి కొడుకుల ఉద్యోగ విషయాలు, కుటుంబ స్థితి గతులు, మంచి చెడ్డలు వగైరా విషయాలన్నీ చిదంబరానికి తెలియజేశారు. చిదంబరం ఆయా పెళ్ళి కొడుకుల తల్లి దండ్రులకు ఉత్తరాలు రాసి తమ గురించి విన్నవించుకునే వారు. ఈ లోగా జగన్నాథం కూడా ఆ చిరునామా వాళ్ళని స్వయంగా కలుసుకుని పెళ్ళి చూపులకి డేట్స్ ఫిక్స్ చేసి చిదంబరానికి ఉత్తరం వ్రాశారు. పెళ్ళి కొడుకుల్ని వరుసగా చూసేందుకై చిదంబరంగారు అమ్మాయి సుగుణతో హైదరాబాద్ బయలుదేరారు. పెళ్ళి చూపులన్నీ జగన్నాథం ఇంట్లోనే!

* * *

మొదటి పెళ్ళి కొడుకు పేరు శంకర్రావు. అతను తల్లి దండ్రులతో సుగుణను చూసుకుందికి వచ్చాడు. సుగుణను చూశాడు. పిల్ల బాగానే ఉందన్నాడు శంకర్రావు. పెళ్ళి కొడుకు తల్లి ప్రశ్నలు వేసింది.

"ఏం చదువుకున్నా వమ్మాయ్?"

"బి. ఏ. ఫైనుకూడా పాసయ్యాను" అంది సుగుణ.

"వంటా అదీ, పాటా అదీ వచ్చా".

"వంట వచ్చండి. పాటా అదీ రాదండి".

పిల్ల బాగానే ఉంది అన్నట్లుగా చూసింది పెళ్ళి కొడుకు తల్లి. శంకర్రావు తండ్రి అన్నారు.

"మాకు అమ్మాయి నచ్చింది జగన్నాథంగారూ! ఇహ కట్న కానుకల విషయం. ఇరవై వేలు పుచ్చుకోవాలనుంది మాకు. మా ఆవిడ మరీ ఇరవై వేలేనా అంటూంది. మొన్నీ మధ్య ఏలూరు వాళ్ళొచ్చారు. మేం అడిగినంత కట్నం ఇచ్చి లాంఛనాలు గట్రా బాగానే జరిపిస్తాం అన్నారు. కానీ పిల్ల కాస్త చామన చాయగా ఉంటుందని ఆలోచిస్తున్నాం. రేపు పదిహేడో తారీఖున తెనాలి వారు పెళ్ళి చూపులకు రమ్మని రాశారు. అక్కడికి వెళ్ళాలి. మీరు ఆ ఇరవై, ఆ పైన లాంఛనాలు ఇప్పించ గలిగితే తాంబూలాలు పుచ్చేసుకుందాం. తెనాలి రానక్కర్లేదని వాళ్ళకి ఉత్తరం రాసి పడేస్తాను. లేదూ మీ రంతా ఇవ్వలేనంటే తెనాలి వెళ్ళడానికి రిజర్వేషన్ చేయించుకోవాలి మరి" అన్నాడు.

ఆయన మాట్లాడే తీరు సుగుణకి చిర్రెక్కించింది. "మీరు రిజర్వేషన్ చేయించుకోండి" అంది లేచి ముందు గదిలోకి వెళ్ళిపోతూ. పెళ్ళి కొడుకు తల్లి బుగ్గ లునొక్కుకుంటూ 'అయ్యో ఎంత మాటనేసిందో' అంది.

"రా నాన్నా పోదాం" అన్నాడు శంకర్రావు. అందరూ వెళ్ళిపోయారు.

"ఎందు కన్నావమ్మా ఆ మాట—వాళ్ళేమను అందరూ వెళ్ళిపోయాక.

"లేకపోతే ఏమిటండీ మాట్లాడే తీరు అదేనా? ముళ్ళ మీద కూర్చున్నట్లు ఏమిటో ఆ దూకుడు. కాస్త ముందు వెనక తగ్గి అనకూడదూ. డొంక తిరుగుడు పద్ధతి. నేను అలా అన్నానని ఎందు కన్నావ్ అన్నారు. ఆ పెళ్ళి కొడుకు అన్న మాట బాగుందా. అలాంటి వాడితోనా నా పెళ్ళి. పోనీండి ఇంకో ముగ్గు రొస్తారుగా చూసుకుందుకి" అంది సుగుణ.

"మనం వాళ్ళతో తూగలేమురా. ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళి చేసి ఇప్పటికే అలిసి పోయాం. మూడో కూతురుకు అంత కట్నం ఎక్కడ తేగల్ను. రిటైరైన ఈ జడి పంతులు పెన్షనే సరిగా రాదు. ఏమవుతుందో ఏమో" అన్నారు చిదంబరంగారు.

* * *

రెండో పెళ్ళి కొడుకు లక్ష్మీపతి.

పెళ్ళి చూపు లయ్యాయి. పిల్ల నచ్చిందన్నారు.

'మహాలక్ష్మిలా ఉంది అమ్మాయి' అన్నారు లక్ష్మీపతి తండ్రి.

"ఏమిటో నండి. కట్నం పేరెత్తితేంటే భయమేస్తుంది. మా లక్ష్మీపతికి కట్నం రూపేణా ఏమీ పుచ్చుకో కూడదనుకుంటున్నాం. అందుకే మా ఇవ్వ దలచుకున్నది బ్యాంకులో అబ్బాయి పేర ఫిక్స్‌డ్ డిపాజిట్ వేద్దామనుకుంటున్నా. అబ్బాయి పి హెచ్. డి. చేస్తాట్ట. అందుకయ్యే ఖర్చు మీరే భరిస్తే—అమ్మాయి సంతోషమేగా మన క్కావలసింది. ఇక లాంఛనాలు అవి వద్దన్నా తప్పవనుకోండి. పోతే మా ఆవిడ అంటుంది అమ్మాయి పేర లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోమని చెప్పమంది. మేం అడిగినవి సబబే కదా జగన్నాథంగారూ!" అన్నాడు లక్ష్మీపతి తండ్రి.

అర్థంకాని నవ్వొకటి విసిరారు జగన్నాథంగారు.

"ఎల్లుండి మంచి ముహూర్తం మట. మీరు ఏ నిర్ణయం తీసుకున్నదీ రేవు కబురంపిస్తే ఎల్లుండి తాంబూలాలు పుచ్చుకుందాం" అన్నాడు లక్ష్మీపతి తండ్రి.


జగన్నాథం, చిదంబరం ఏమీ మాట్లాడలేక పోయారు. అమ్మాయి అంద చందాలు, గుణ గణాల కన్నా డబ్బుకే ప్రాధాన్యత ఇస్తున్నారు వాళ్ళు. అమ్మాయి పేర పాలసీ తీసుకోమనేసరికి ఏదోలా అనిపించింది. ఈ సంబంధం కుదరక పోతేనే మంచిదేమో అనిపించింది.

"మరి మేం వెళ్ళొస్తాం. ఆటో వాడి కివ్వడానికి డబ్బు లిస్తారేమిటి?" అన్నాడు లక్ష్మీపతి తండ్రి..

ఐదు రూపాయలు తీసి ఆయన చేతిలో పెట్టారు చిదంబరం. వాళ్ళు వెళ్ళి పోయారు.

తెల్ల మచ్చల వైద్యం
వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇంత ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి పోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అవి ఎంత బాగా తగ్గిపోతున్నదో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుంచి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.
ఈ వైద్యం కోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

రూ. 74 విలువచేసే ఉచిత* బహుమతులు
ప్రపంచంలోని మొట్టమొదటి కండ పుష్టిని పెంచే సాధనం బుల్‌వర్కర్ కొన్నప్పుడు

MAIL ORDER SALES PVT. LTD. (Order Dept. BWC-POR-Tel).
15, Methew Road, Bombay 400 004.
సరియైన బాక్స్ ☑ లో టిక్ పెట్టండి!
PW-19
AVAILABLE AT LEADING STORES AND OUR SHOWROOM AT ABOVE ADDRESS

"ఈ సంబంధం వద్దురా జగన్నా. ఆయన సలా అంటుంటే నా కేమిటోలా అయిపోయింది మనసంతా. ఆ ఇంట్లో అమ్మాయి సుఖ పడదురా" అన్నారు చిదంబరం.

సుగుణ ఏమీ మాట్లాడ లేకపోయింది.

• • •

మూడో పెళ్ళి కొడుకు రాంబాబు.

అతనొక్కడే వచ్చాడు సుగుణను చూడటానికి. ఒక్కడే రావడాన్ని బట్టి పెళ్ళి ప్రయాణమంతా అతని ఇష్టానికే వదిలేశారేమో అనుకుంది సుగుణ. ముందు ఇతను చూసి వెళ్ళాక పెద్దవాళ్ళు వస్తారేమో అనుకున్నారు చిదంబరం, జగన్నాథం.

సుగుణ వచ్చి కూర్చుంది. రాంబాబు చూశాడు. సంతోషంగా నవ్వాడు. "ఇక ఇంట్లోకి వెళ్ళి పొండి" అన్నాడు. ఏమైనా మాట్లాడిస్తా డనుకుంది కానీ అలా అనేసరికి నిస్పత్తువ ఆవహించినట్లైంది సుగుణకి.

"నాకు సుగుణగారు నచ్చారండి. ఈవిషయాన్ని మా నాన్నగారితో మాట్లాడతాను. ఈ లోగా మీరు ముహూర్తాలు పెట్టించే ఏర్పాటులోనే ఉండండి" అన్నాడు రాంబాబు కుర్చీలోంచి లేస్తూ.

"మరి కట్నం విషయం" అని నోటి దాకా వచ్చి అడిగితే,చిన్న కుర్రాడు ఏమనుకుంటాడోనని మౌనం వహించారు చిదంబరంగారు.

"కూర్చోవోయ్ వెళుదూ గాని. అన్నట్లు మీ అన్నయ్యకి ఏ మాత్రం కట్నం పుచ్చుకున్నారోయ్" అన్నారు జగన్నాథంగారు.

"ఆయన కాండి. తక్కువే పది వేలు. అన్నట్లు కట్న మంటే గుర్తు కొచ్చింది. మా నాన్నగారు నా కట్నం విషయంలో మీ కొకటి చెప్పమన్నారు" అన్నాడు.

"ఏమిటి బాబూ అది," అన్నారు చిదంబరంగారు. కట్నం విషయం అనగానే ఆయనకు కాస్త వణుకు పుట్టింది. ఇతనేం అంటాడో నని.

"అదేనండి. మీ అమ్మాయి మాకు నచ్చింది. యోగ్యమైన పిల్ల. కట్నం విషయం పెద్ద పట్టింపు లేదు. నాకో చెల్లెలు ఉంది. మీకు తెలిసే ఉంటుంది. దానికి సంబంధాలు చూస్తున్నాం. మా చెల్లాయి పెళ్ళికి మేం కట్నం ఇవ్వాలి కదండీ. మీరు నాకు కట్న మిచ్చి మేం ఆ పెళ్ళి కొడుక్కి కట్న మిచ్చి ఇన్ని ఇబ్బందులు ఎందుకండి. దానికి బదులు మా చెల్లాయికి సంబంధం నిశ్చయ మయ్యాక మీరు నా కిచ్చే కట్నం పొమ్మని మీరేనా తరపున మా చెల్లాయికి చూసే సంబంధం వాళ్ళ కివ్వాలి" అన్నాడు రాంబాబు.

"అంటే" అన్నాడు చిదంబరం.

"అంటే. . . ఇప్పుడు వీళ్ళిద్దరికీ పెళ్ళి జరిగి పోతుంది. ఇప్పుడు నువ్వు కట్నం బాపతుగా ఏమీ ఇవ్వక్కర్లేదు. ఈ లోగా అతని చెల్లెలుకి పెళ్ళి నిశ్చయం అవుతుందిగా. వాళ్ళకి కట్నం ఈయనగారు ఇవ్వరుట. వీళ్ళ తరపున నువ్వే ఇవ్వాలిట. అది" అని అన్నాడు జగన్నాథం.

"ఎంతవరకూ ఉంటుందేమిటి? మీ చెల్లాయిని చూసే అబ్బాయికి ఇవ్వబోయే కట్నం" అన్నారు చిదంబరం.

"ఏమో ఏం చెప్పగలనండి. కూరకంగా

చెయ్యడానికి మీ రొప్పుకుంటే కాస్త పెద్ద సంబంధమే చూస్తాం. ఇలా చేయడం మీకు ఇష్టమైతే తాంబూలాలు పుచ్చుకొనే రోజున కాగితాలు వ్రాసుకుందామని చెప్పమన్నారు నాన్న గారు" అన్నాడు రాంబాబు.

చిదంబరం, జగన్నాథం తెల్లబోయారు "కాగితాలం టే....?"

"అదే...మీరు మా చెల్లాయి పెళ్ళి కట్నం మీరే ఇస్తారని, ఈ విషయం కాగితాలమీద వ్రాసుకుంటే మంచిదిట. పెళ్ళి జరిగేక పేచీలొస్తే కష్టంకదండీ" అన్నాడు రాంబాబు.

"అలాగా నాయనా! మంచిది. నేనొచ్చి మీ నాన్న గారితో మాట్లాడుతాలే" అన్నారు చిదంబరంగారు.

రాంబాబు వెళ్ళిపోయాడు.

జగన్నాథం, చిదంబరం తల పట్టుకు కూర్చు న్నారు. ఇన్ని సంబంధాలు చూస్తున్నాం ఒక్కటైనా కుదరకపోతుందా అనుకుంటే అన్నీ ఒక్కలాగే బెడిసికొడుతున్నాయి. రాంబాబు మాటలు 'ఛీ' అనిపించాయి సుగుణచేత. మరీ ఇంత దారుణంగా వంచించడమా ఆడపిల్లకలవాళ్ళని. తను ఆడపిల్లై పుట్టి పాపమే చేసుకుంది. నాన్న, జగన్నాథం బాబాయ్ ఎంత బాధపడుతున్నారో!

*   *   *

నాలుగో పెళ్ళికొడుకు ప్రసాదరావు.

సుగుణ ఈ పెళ్ళి చూపులకు ఒప్పుకోలేదు. చూడటానికి వచ్చిన వాళ్ళమాటలు శూలాల్లా గుచ్చుకుంటుంటే ఎలా భరించడం. తనను ముందు పెట్టుకొని ఏదో పశువును బేరమాడినట్లు అడుగుతున్నారు. జగన్నాథంగారు ఎలాగో ఒప్పించారు.

ప్రసాదరావు, అతని తల్లి వచ్చారు. సుగుణ వచ్చి కూర్చుంది. వంటొచ్చా, పాటొచ్చా విషయాలతోపాటు మామూలు సంగతులు కూడా అడిగింది. నీకు ఇలాంటి పట్నాల్లో ఉండడం సరదానా? అందరితో కలిసి మెలిసి తిరుగుతావా? నీ స్నేహితురాళ్ళెంతమంది? ఈ వూరు నీకు నచ్చిందా? లాంటి ప్రశ్నలన్నీ అడిగింది. అన్నింటికి ఓపిగ్గా నెమ్మదిగా సమాధానాలిచ్చింది సుగుణ.

'ఈ పెళ్ళి చూపు లోక పద్ధతిలో జరిగింది. ఇదెలా పరిణమిస్తుందో' అనుకుంది సుగుణ.

ప్రసాదరావు తల్లి కొడుకువైపు చూసి తల పంకించింది 'తనకు ఇష్టమైంది' అన్నట్లుగా.

"నాకు మీ అమ్మాయి నచ్చిందండీ. మీ అమ్మాయికి నేనూ నచ్చే ఉంటాను. ఇక కట్న కానుకల విషయానికొస్తే ఒక్కరి సంపాదనతో ఇంతమందిమి ఈ హైదరాబాద్‌లో ఎలా బ్రతుకుతున్నామో అర్థంకాకుండా ఉంది. తమ్ముళ్ళిద్దరి చదువులు, చెల్లెలు పెళ్ళికి చేసిన బాకీ తీర్చడం, ఇక మామూలు అవసరాలు ఇవన్నీ నా ఒక్కడి సంపాదనమీదనే నడుస్తున్నాయి. ఈ బాధ్యతలు తీరేవరకూ పెళ్ళి చేసుకోకూడదనుకున్నాను. కానీ మా అమ్మ పోరు పడలేక చేసుకుందుకి ఒప్పుకున్నాను. అదీ ఒక షరతు మీద" అన్నాడు ప్రసాదరావు.

అందరూ ఊపిరి బిగపట్టి వింటున్నారు ఏం చెప్తాడోనని.

"నాకు కట్న కానుకలతో పట్టింపులేదు. నాక్కాబోయే భార్యమాత్రం కొంతకాలం ఉద్యోగం చెయ్యాలి. అలా వచ్చిన జీతంతో నాకు సహాయపడాలి. మీరిచ్చే కట్నం నా బాధ్యతల్లో కొన్ని తీరిపోవచ్చు. కానీ అలా చేయడం నాకిష్టంలేదు. మీరు కట్నమిచ్చినా ఆమె ఉద్యోగం చేయక తప్పదు. అన్నీ ఇపుడే అయిపోతాయి. ఇచ్చిన కట్నం అయిపోతుంది. ఉద్యోగం చేయకా తప్పదు. కనుక మీరు కట్నంగా ఏమైనా ఇవ్వదలుచుకుంటే అది సుగుణగారి పేరున బేంకులో వేసెయ్యండి. ఫ్యూచర్‌లో తన పేర ఏ ఇల్లో కొనుక్కుంటుంది" అన్నాడు ప్రసాదరావు.

నా అభిప్రాయము అదే అన్నట్లుగా "అవునండి అన్నయ్యగారూ" అంది ప్రసాదరావు తల్లి.

కాస్సేపు కూర్చుని వెళ్ళిపోయారు వాళ్ళు. చిదంబరం వాళ్ళను బస్‌స్టాప్ వరకూ సాగనంపడానికి వెళ్ళాడు. కాస్సేపటికి తిరిగివచ్చాడు.

"నాకీ సంబంధం నచ్చలేదురా జగ్గూ" అన్నారు.

జగన్నాథం తెల్లబోయాడు ఆ మాటకి. ఇంత మంచి సంబంధం వద్దంటున్నాడేమిటావిడి.

"ఎందుకని?"

"అబ్బాయికి బోల్డు బాధ్యతలు ఉన్నాయట. మనం ఇచ్చే కట్నం మాట ఎలా ఉన్నా అమ్మాయి ఉద్యోగం కూడా చెయ్యాలిట. దీన్నిబట్టి అతగాడు అమ్మాయిని సుఖపెట్టగలడా అనిపిస్తుంది. ఉద్యోగమూ చేసి, ఇంట్లో చాకిరీచేసి ఎప్పుడూ బాకీలు ఎప్పుడు తీరుతాయా అని ఆలోచిస్తూ ఆ ఇంట్లో అమ్మాయికి సంతోషం ఉంటుందట్రా. పైగా కట్నం పట్టింపు లేదన్నవాళ్ళే ఇలాన్నే చూశాను. మరి అతనిలో ఏమైనా లోపం ఉందో ఏమో మనకేం తెలుస్తుంది" అన్నారు చిదంబరం.

జగన్నాథం చిరునవ్వు నవ్వాడు.

"ఒరే ఒక్కమాట చెబుతాను వింటావా. ఈ నాలుగు సంబంధాల్లో ప్రసాదరావే యోగ్యుడుగా కనిపిస్తున్నాడ్రా. కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలనే పట్టుదల అతనిలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అతని భవిష్యత్ ప్రణాళిక నీ చెవిన పడిందో లేదో! తనకాబోయే భార్య పేర ఇల్లు కొంటాట్ట. ఇవన్నీ విడిచిపెట్టు. పాతికవేలు కట్నం పెట్టి శంకర్రావుని అల్లుడిగా కొన్నా పుల్లవిరుపు మాటలు, విసుర్లు తప్పక ఉంటాయి. ఇక లక్ష్మీపతికి తెచ్చుకుంటే ఆ అమ్మాయి మనకు దక్కదేమో అనిపిస్తుంది. రాంబాబు అల్లుడిగా వస్తే నువ్వు గుండె ఆగి చావడం ఖాయం. ఇక ప్రసాదరావు మాట. అతను అల్లుడుగా వస్తే నువ్వు మంచి అల్లుడు దొరికాడని సంబరపడడం ఖాయం. నీకు ప్రసాదరావూ నచ్చలేదనుకో. ఇక ఈ హైదరాబాదులో ఉండే పెళ్ళికొడుకు లెవ్వరూ నీకు నచ్చరు. నువ్వీ జన్మలో సుగుణను ఒకింటి దానిని చెయ్యలేవు. తిరిగి మీ వూరు వెళ్ళిపోయి మూలకూర్చుని ఏడ్చుకోవాలి ఇద్దరమూను.

"ప్రస్తుత పెళ్ళిళ్ళ పరిస్థితి మార్కెట్‌లో కూరగాయల బేరంలా ఉంది. మారు మాట్లాడక అడిగిన కట్నం ఇస్తే వెంటనే పెళ్ళి. లేదంటే ఆ కష్టం ఆడపిల్లకే. ఎంతకాలమైనా పెళ్ళికాక అలా ఉంటుంది. ఎంత కట్నం అడిగినా సరేనని పెళ్ళి చేస్తున్నామే. కట్నం వద్దని ముందుకొచ్చిన పెళ్ళికొడుకుని చూశావా. ఒకవేళ వచ్చినా ప్రసాదరావుని నువ్వన్నమాటే అంటా రందరూ. మగపెళ్ళివారంతా తామే ప్రత్యేకంగా పుట్టి పెరిగినట్లు ఆడపిల్ల వాళ్ళనిలా బాధ పెడుతున్నారు. యోగ్యుడని తెలిసే పెళ్ళి చేస్తారు. కాదనను. కానీ పెళయ్యాక ఆ యోగ్యత వ్యక్తపైతే. అందుకే కేవలం కట్నంకోసం వాళ్ళలా బేరాలు సాగిస్తే మనం ఎందుకు లొంగిపడుండాలి. పెళ్ళి వ్యాపారమైతే వాళ్ళు అడిగిన ధరకు బేరంచేసి చివరకు కుదిరిన ధరకు కొనుక్కోవడం మనుషుల విషయంలో మంచిదికాదురా. ఎంతిష్టంగలవో చూసుకోవాలి. నచ్చకపోతే వేరే కొట్టుకి పోవాలి. పెళ్ళనే ఈ వ్యాపారంలో మనం మూడుకొట్లు తిరిగాం. నాలుగో కొట్టుకి వచ్చాం. ఇక్కడ వస్తువు ధరకన్నా దాని నాణ్యత బాగుంది. దాని వల్ల వచ్చే మంచి ఎక్కువ. కనుక ఎంతరేటైనా పెట్టు కానీ ఏదో లోపం అంటూ వంకర పెట్టకు." అన్నారు జగన్నాథంగారు.

"నాన్నా! నేనోమాట చెప్పనా" అంది సుగుణ.

"ఏమిటమ్మా."

"ఇంతకా ముగ్గురు పెళ్ళికొడుకులకూ "మీ సరుకు మాకు నచ్చలేదని కబురు పెట్టండి" అంది.

"మరి ప్రసాదరావు."

"నా ఇష్టం" అంది.

"సరే..." అన్నారు చిదంబరంగారు నవ్వుతూ. ★

తలీ పిలా

